


# ఒకరినొకరు

### యేసయ్య ప్రేమ గల నామములో మీకు శుభములు కలుగును గాక!

*మూలవాక్యము:*

**యోహాను 13:34**- మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను.

**Ephesians(ఎఫెసీయులకు) 4:25**

మనము ఒకరికొకరము అవయవములైయున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను.

**1 Corinthians(మొదటి కొరింథీయులకు) 12:27**

అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములైయున్నారు

మనమందరము క్రీస్తు యేసు యొక్క పరిశుద్ధ శరీరమందు అవయవములై యున్నామని పరిశుద్ధ గ్రంథము తెలియజేస్తుంది. అలాగే మనము ఒకరికి ఒకరము అవయవములుగా ఉన్నామని వాక్యము తెలియజేస్తుంది. ఏ శరీరములో అవయవములన్ని చక్కగా పని చేస్తాయో ఆ శరీరము ఆరోగ్యంగా ఉంటుంది. ఆలాగుననే శరీరములోని అవయవములు ఒకదానికొకటి పరస్పరం సహకరించుకుంటేనే దైనందిన జీవితం ముందుకు కొనసాగుతుంది. గనుక మనము పరిపూర్ణంగా పరిశుద్ధులగుటకు ఆత్మీయ జీవితంలో ముందుకు కొనసాగాలంటే మనము ఒకరికి ఒకరము ఏమి చేయాలి? ఒకరితో ఒకరము ఎలా ఎలా నడుచుకోవాలి ? అనే అంశాలను దేవుని వాక్యంలో తెలుసుకుందాం.

***విశ్వాసులు ఒకరికి ఒకరు ఏమి చేయాలి :***

1. **ఒకరినొకరు ప్రేమింపవలెను :**

- **యోహాను 13:34**- మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను.
- **1 John(మొదటి యోహాను) 3:23 -** ఆయన ఆజ్ఞ యేదనగా ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని, ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింపవలెననునదియే.
- **1 John(మొదటి యోహాను) 3:13,14,15,16 -** సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించిన యెడల ఆశ్చర్యపడకుడి.

  మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములోనుండి జీవములోనికి

దాటియున్నా మని యెరుగుదుము. ప్రేమలేని వాడు మరణమందు నిలిచియున్నాడు.
తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును

- నిత్యజీవముండదని మీరెరుగుదురు.
  ఆయన మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము.
- **1 John(మొదటి యోహాను) 4:12 -** ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండ లేదు; మన మొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచియుండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును.
- **1 John(మొదటి యోహాను) 4:20 -** ఎవడైనను నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు(ఎట్లు ప్రేమింప గలడు?)
- **1 Peter(మొదటి పేతురు) 4:8 -** ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి.

2. **ఒకరినొకరు క్షమించుడి:**

- **ఎఫెసీయులకు 4:32-** ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.
- **Colossians(కొలొస్సయులకు) 3:13 -** ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు (క్రీస్తు)మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి.
- **Matthew(మత్తయి సువార్త) 6:12,14,15 -** మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.
  మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును.
  మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.

3. **ఒకనినొకడు ఆదరించుకొనుడి:**

- **1 థెస్సలొనీకయులకు 4:18-** కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి

4. **ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి:**

- **యాకోబు 5:16-** మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలము గలదై యుండును.




**5. ఒకనితోనొకడు సమాధానముగా ఉండుడి:**

- **1 థెస్సలొనీకయులకు 5:13**- వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితోనొకడు సమాధానముగా ఉండుడి.
- **Romans(రోమీయులకు) 12:18** - శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి.

**6. ఒకనితోనొకడు మనస్సు కలిసి ఉండుడి :**

- **Romans(రోమీయులకు) 15:6** - క్రీస్తుయేసు చిత్తప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక.

**7. ఒకరికి ఒకరు ఆతిథ్యము చేయుడి :**

- **1 Peter(మొదటి పేతురు) 4:9** - సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి.
- **Romans(రోమీయులకు) 12:13** - పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి.
- **Hebrews(హెబ్రీయులకు) 13:1** - సహోదరప్రేమ నిలువరముగా ఉండనీయుడి
  ఆతిథ్యము చేయ మరవకుడి; దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యముచేసిరి.

**8. ఒకనినొకడు చేర్చుకొనుడి:**

- **Romans(రోమీయులకు) 15:7** - కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి.
- **2 Corinthians(రెండవ కొరింథీయులకు) 7:2** - మమ్మును మీ హృదయములలో చేర్చుకొనుడి; మేమెవనికి అన్యాయము చేయలేదు, ఎవనిని చెరుపలేదు, ఎవనిని మోసము చేయలేదు.
- **Matthew(మత్తయి సువార్త) 10:40,41,42** - మిమ్మును చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును; నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవాని చేర్చుకొనును.
  ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్తఫలము పొందును; నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొనువాడు నీతిమంతుని ఫలము పొందును.
  మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.
- **John(యోహాను సువార్త) 19:27** - తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను. ఆ గడియనుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను.

**9. ఒకనినొకడు సహించుడి:**

- **Ephesians(ఎఫెసీయులకు) 4:1,2** - కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై ప్రేమతో ఒకనినొకడు సహించుచు,
  మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని

- **Colossians(కొలొస్సయులకు) 3:13** - ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు (క్రీస్తు)మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి.

**10. ఒకరి సుఖదుఃఖములయందు ఒకరు పాలివారై ఉండుడి :**

- **1 Peter(మొదటి పేతురు) 3:8** - తుదకు మీరందరు ఏకమనస్కులై యొకరి సుఖదుఃఖములయందు ఒకరు పాలుపడి, సహోదర ప్రేమ గలవారును, కరుణాచిత్తులును, వినయమనస్కులునై యుండుడి.
- **1 John(మొదటి యోహాను) 3:17** - ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?

**11. ఒకనినొకడు హెచ్చరించుడి :**

- **Hebrews(హెబ్రీయులకు) 10:24** - కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు,
- **1 Timothy(మొదటి తిమోతికి) 4:13** - నేను వచ్చువరకు చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము.
- **Ephesians(ఎఫెసీయులకు) 5:19** - ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు,

**12. ఒకనికి ఒకడు బుద్ధిచెప్పుడి :**

- **Colossians(కొలొస్సయులకు) 3:16**- సంగీత ములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధిచెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.
- **Romans(రోమీయులకు) 15:14** - నా సహోదరులారా, మీరు కేవలము మంచివారును, సమస్త జ్ఞానసంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్ప సమర్థులునైయున్నారని నామట్టుకు నేనును మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముచున్నాను.
- **2 Thessalonians(రెండవ థెస్సలొనీకయులకు) 3:13,14,15** -సహోదరులారా, మీరైతే మేలు చేయుటలో విసుకవద్దు.

  ఈ పత్రిక మూలముగా మేము చెప్పినమాటకు ఎవడైనను లోబడని యెడల అతనిని కనిపెట్టి, అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి.

  అయినను అతనిని శత్రువుగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధిచెప్పుడి.

**13. ఒకనికి ఒకడు బోధించుడి :**

- **Colossians(కొలొస్సయులకు) 3:16**- సంగీత ములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధిచెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.

**14. ఒకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుకొనుడి :**

- **Philippians(ఫిలిప్పీయులకు) 2:3 -** కక్షచేతనైనను వ్యర్థాతిశయముచేతనైనను ఏమియు చేయక వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు

**15. ఒకనికొకడు ఉపచారము చేయుడి:**

- **1 Peter(మొదటి పేతురు) 4:10,11 -** దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, యొక్కొకడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి. ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక. ఆమేన్.
- **John(యోహాను సువార్త) 12:2 -** మార్త ఉపచారము చేసెను; లాజరు ఆయనతో కూడ భోజమునకు కూర్చున్నవారిలో ఒకడు.
- **Mark(మార్కు సువార్త) 1:31 -** ఆయన ఆమెదగ్గరకు వచ్చి, చెయ్యిపట్టి ఆమెను లేవనెత్తెను; అంతట జ్వరము ఆమెను వదలెను గనుక ఆమె వారికి ఉపచారము చేయసాగెను.
- **1 Kings(మొదటి రాజులు) 19:21-** అందుకతడు అతనిని విడిచి వెళ్లి కాడి యెడ్లను తీసి వధించి వాటిమాంసమును గొర్తినొగల చేత వంటచేసి జనులకు వడ్డించెను. వారు భోజనము చేసిన తరువాత అతడు లేచి ఏలీయా వెంబడి వెళ్లి అతనికి ఉపచారము చేయుచుండెను.

**16. ఒకని యెడల ఒకడు మేలైన దానిని చేయుడి:**

- **1 Thessalonians(మొదటి థెస్సలొనీకయులకు,) 5:15 -** ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి;మీరు ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి.

**17. ఒకనితో నొకడు పాపములను ఒప్పుకొనుడి:**

- **James(యాకోబు) 5:16 -** మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలము గలదై యుండును.

**18. ఒకనినొకడు పురికొల్పవలెను :**

- **Hebrews(హెబ్రీయులకు) 10:25 -** ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము.

**Example: -**

- **John(యోహాను సువార్త) 1:45 -** ఫిలిప్పు నతనయేలును కనుగొని ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి; ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను.




- **John(యోహాను సువార్త) 4:39,40 -** నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటనుబట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి.
  ఆ సమరయులు ఆయన యొద్దకు వచ్చి,తమయొద్ద ఉండుమని ఆయనను వేడుకొనిరి గనుక ఆయన అక్కడ రెండు దినములుండెను.

**19. ఒకని యెడల ఒకడు దయగలిగియుండుడి :**

- **Ephesians(ఎఫెసీయులకు) 4:32 -** ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

**20. ఒకనికొకడు లోబడియుండుడి:**

- **Ephesians(ఎఫెసీయులకు) 5:21-** క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి.

**21. ఒకనియందొకడు అనురాగము కలిగియుండుడి :**

**Romans(రోమీయులకు) 12:10 -** సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై, ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి.

**22. ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి :**

**Romans(రోమీయులకు) 12:10 -** సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి.

**23. ఒకరినొకరు ఎడబాయకుడి( భార్య భర్తలు):**

- **1 Corinthians(మొదటి కొరింథీయులకు) 7:5 -** ప్రార్థన చేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలము వరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి; మీరు మనస్సు నిలుపలేకపోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి.

**24. ఒకని కొకడు వందనములు చేయుడి:**

- **Romans(రోమీయులకు) 16:16 -** పవిత్రమైన ముద్దుపెట్టుకొని యొకని కొకడు వందనములు చేయుడి. క్రీస్తుసంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి.
- **2 Corinthians(రెండవ కొరింథీయులకు) 13:12 -** పవిత్రమైన ముద్దుపెట్టుకొని యొకరికి ఒకరు వందనములు చేసికొనుడి.
- **Acts(అపొస్తలుల కార్యములు) 20:36,37,38 -** అతడీలాగు చెప్పి మోకాళ్లూని వారందరితో ప్రార్థన చేసెను.
  అప్పుడు వారందరు చాల ఏడ్చిరి. మీరు ఇకమీదట నా ముఖము చూడరని అతడు చెప్పినమాటకు విశేషముగా దుఃఖించుచు
  పౌలు మెడమీద పడి అతనిని ముద్దుపెట్టుకొని, వారు ఓడవరకు అతనిని సాగ నంపిరి.




## విశ్వాసులు ఒకరికి ఒకరు ఏమి చేయకూడదు :

1. **ఒకనితో ఒకడు అబద్ధ మాడకూడదు:**

   **కొలొస్సయులకు 3:9-** ఒకనితో ఒకడు అబద్ధ మాడకుడి; ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ

2. **ఒకనికొకడు తీర్పు తీర్చకూడదు:**

   **రోమీయులకు 14:13-** కాగా మనమికమీదట ఒకనికొకడు తీర్పు తీర్చకుందము. ఇదియుగాక, సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయకుందుమని మీరు నిశ్చయించుకొనుడి

3. **సహోదరునికి హాని తల పెట్టకూడదు :**

   **ఆదికాండం : 37:19,20-** వారుఇదిగో ఈ కలలు కనువాడు వచ్చు చున్నాడు;
   వీని చంపి యిక్కడనున్న ఒక గుంటలో పారవేసి, దుష్టమృగము వీని తినివేసెనని చెప్పుదము, అప్పుడు వీని కలలేమగునో చూతము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి.

4. **ఒకరినొకరు కరచుకొని భక్షించ కూడదు:**

   **గలతీ 5:15-** అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి.

5. **సణుగుకొన కూడదు:**

   **1 పేతురు 4: 9** సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి.

6. **ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడదు :**

   **James(యాకోబు) 4:11 -** సహోదరులారా, ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి. తన సహోదరునికి విరోధముగా మాటలాడి తన సహోదరునికి తీర్పు తీర్చువాడు ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా మాటలాడి ధర్మశాస్త్రమునకు తీర్పుతీర్చుచున్నాడు. నీవు ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చినయెడల ధర్మశాస్త్రమును నెరవేర్చువాడవుకాక న్యాయము విధించు వాడవైతివి.

7. **ఒకరి మీద ఒకరు వ్యాజ్యెమాడకూడదు:**

   **1 Corinthians(మొదటి కొరింథీయులకు) 6:1** - మీలో ఒకనికి మరియొకని మీద వ్యాజ్యెమున్నప్పుడు వాడు పరిశుద్ధుల యెదుట గాక అనీతిమంతుల యెదుట వ్యాజ్యెమాడుటకు తెగించుచున్నాడా?

8. **ఒకనితో నొకడు పెనుగులాడకూడదు :**

   **Genesis(ఆదికాండము) 25:22** - ఆమె గర్భములో శిశువులు ఒకనితో నొకడు పెనుగులాడిరి గనుక ఆమెఈలాగైతే నేను బ్రదుకుట యెందుకని అనుకొని యీ విషయమై యెహోవాను అడుగ వెళ్లెను. అప్పుడు యెహోవా ఆమెతో నిట్లనెను

9. **ఒకరితో ఒకరు పొసగకయుండు వారివలె ఉండకూడదు :**

   **Daniel(దానియేలు) 2:43 -** ఇనుమును బురదయు మిళితమైయుండుట తమరికి కనబడెను; అటువలె మనుష్య జాతులు మిళితములై యినుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగకయుందురు.




యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధ రక్తము చేత కొనబడిన మనమందరము ఎలాంటి సంబంధ భాంధవ్యాలు కలిగియుండాలో దేవుని వాక్యము స్పష్టముగా తెలియజేసింది. అలాగే ఎలాంటి సంఘర్షణ మన మధ్యలో ఉండకూడదో తెలియజేసింది. అయితే నేటి క్రైస్తవ సమాజములో ఒకే సంఘానికి, ఒకే సహవాసానికి చెందిన వారు సహితము ఒకరినొకరు నిందించుకుంటూ దూషించుకుంటూ ఉన్నా రు.

ఇక సంఘాల మధ్య ఉండవలసిన ఐక్యత, ప్రేమ చాలా వరకు కొరవడింది. క్రైస్తవులే క్రైస్తవులకు శత్రువులవుతున్నా రు. వాక్యములో మనము ధ్యానించినట్లుగా భుదిగంతముల వరకు ఆయన పిల్లలందరు ఆయన శరీరములోని అవయవములని గుర్తెరిగి దేవునికి మహిమకరంగా జీవించునట్లు మనము ప్రార్థన చేద్దాం. అలాంటి కృప ప్రభువు మనకందరికి దయచేయును గాక. ....ఆమెన్.